Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 146 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 04-06-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

# వర్షాలు, వరదల పర్యవేక్షణకు ప్రత్యేక వ్యవస్థ



**హైదరాబాద్ :** మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇప్పటి కే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పా యింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పను ల్లో పురోగతిని గురించి ముఖ్యమంత్రి అడి గి తెలుసు కున్నారు. వర్షాకాల సన్నద్ధత పై అధికారులతో సమీక్షించిన ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీరు చేరితే వెంటనే ఆటోమేటిక్ పంపులతో ఆ నీటిని బయటకు పంపిం చేలా చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అధికారులతో ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షాలు పడినప్పుడు నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసి విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశించారు.

నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సిఎం సూచించారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని, డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలిం చాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండిఏ అధికారులతో పాటు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు చీవాట్లు

**కర్ణాటక :** కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని నటుడు, ఎంఎన్ ఎంఅధినేత కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యల పట్ల కర్ణాటక హైకోర్టు మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజల మనోభావాలను దెబ్బ తీయడం సరికాదని స్పష్టం చేసింది. మీరు కమల్ హాసన్ కావచ్చు, మరొకరు కావచ్చు ప్రజల మనోభావాలను దెబ్బతీయ రాదని ధర్మాసనం పేర్కొంది. థగ్ లైఫ్ సినిమా విడుదలను నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కమల్ తరుపు దాఖలైన పిటిషన్ లో క్షమాపణ ప్రస్తావనే లేదని ధర్మాసనం పేర్కొంది. కమల్ చేసిన వ్యాఖ్యలను హైకోర్టు తప్పుపట్టింది. ఈ దేశ విభజన భాషా ప్రాతిపదికన జరిగింది. ఒక ప్రజాప్రతినిధిగా ఇలాంటి ప్రకటన చేయకూడదు. కర్ణాటక ప్రజలు క్షమాపణ కోరుతున్నారని, మీరు క్షమాపణ చెప్పకుండా రక్షణకోసం కోర్టును

మిగితా 2లో

# మళ్లీ అసైన్‌మెంట్ కమిటీలు

- ప్రజావసరాలకే ప్రభుత్వ మిగులు భూములు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కమిటీల ఏర్పాటు ఖమ్మం జిల్లా
- ములుగుమాడు రెవెన్యూ సదస్సులో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- పంద్రాగస్టు నాటికి భూసమస్యలు అన్నింటికీ విముక్తి : మంత్రి పొంగులేటి
- నాట్లకు ముందే రైతుభరోసా నిధుల జమ : మంత్రి తుమ్మల



**ఖమ్మం :** రాష్ట్రంలో మళ్ళీ అసైన్‌మెంట్ కమిటీలను పునరుద్ధరిస్తామ ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమా ర్క ప్రకటించారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా మంగళవారం ఖమ్మం జిల్లా, మధిర సెగ్మెంట్‌లోని ఎర్రపాలెం మండలం, ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వేతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమా న్ని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రా వు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సిసిఎల్ఏ నవీన్ మిట్టల్, సర్వే సెటిల్మెంట్ ల్యాం డ్ రికార్డ్స్ కమిషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్‌తో కలిసి ఆయన పారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మల్లు భట్టి మాట్లాడు తూ..ఎక్కడైనా ప్రభుత్వానికి సంబంధించిన మి గులు భూములు ఉంటే వాటిని తిరిగి వెనక్కి తీసుకొని ప్రజా వినియోగం కోసం ఉపయోగించుకునేలా అసైన్‌మెంట్ కమిటీలను మళ్లీ ప్రవేశపెట్టబోతున్నామని తెలిపారు.

భూ సంస్కరణల కారణంగా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాల భూమిని పేదలకు అసైన్డ్ చేస్తూ పం పిణీ చేశారని, ధరణిలో ఈ భూములను పార్ట్ బిలో పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేశార ని, భవిష్యత్తులో అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా అసైన్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేసి మిగులు భూ ములతో భూ పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అర్హులకు భూ భారతి చట్టం ద్వారా పట్టాలు పంపిణీ

మిగితా 2లో



# నరేందర్.. సరండర్ అన్న ట్రంప్ : రాహుల్ గాంధీ

ఆపరేషన్ సిందూర్, పాక్ – భారత్ మధ్య కాల్పుల విరమణపై ప్రతిపక్షనాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం నాడు వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. నరేంద్రమోదీ అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ కు లొంగిపోయారని కాంగ్రెస్ నాయకుడు ఆరోపించారు. గతనెల పాకిస్తాన్ తో సైనిక ఘర్షణ సమయంలో , అంటే ఆపరేషన్ సిందూర్, భారత్ –పాక్ మధ్య నాలుగు రోజులపాటు క్షిపణులు, వైమానిక దాడుల సమయంలో అమెరికా ప్రెసిడెంట్ నరేందర్.. సరండర్ అనగానే మోదీ లొంగిపోయి.. కాల్పుల విరమణ ప్రకటించారని రాహుల్ విమర్శించారు. భోపాల్ లో ఒక కార్యక్రమంలో రాహుల్ ప్రసంగిస్తూ, ట్రంప్ నుంచి నరేందర్ జీ వెంటనే లొంగిపోవాలని పిలుపు వచ్చిందని, మోదీ లొంగిపోయారని, అన్నారు. చరిత్ర దీనికి సాక్ష్యం అనీ, ఇది బీజేపీ, ఆర్ఎస్ఎస్ లక్షణం అని విమర్శలు గుప్పించారు. 1971లో పాక్ – భారత్ యుద్ధం సందర్భంగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు

మిగితా 2లో

# బనకచర్లను ఒప్పుకోం

- అడ్డుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం
- మా అభ్యంతరాలను కేంద్రానికి తెలియజేశాం కేంద్ర మంత్రి
- సి.ఆర్ పాటిల్‌కు ఫిర్యాదు చేశాం బనక చర్లను అడ్డుకోవాలని కోరాం గోదావరి రివర్ మేనేజ్‌మెంట్
- బోర్డుకు, కేంద్ర మంత్రికి లేఖలు రాశాం మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్:** ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సముద్రంలో కలిసే నీళ్లే వాడుకుంటామని ఏపీ నేతలు ఎలా చెబుతారని ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ బనకచర్లను అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. సముద్రంలోకి వృథాగా పోయే జలాలనే వినియోగిస్తామని ఆంధ్రప్రదేశ్ నేతలు పేర్కొనడం విస్మయం కలిగిస్తోందన్నారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్‌కు లేఖలు రాశామని, ఈ అంశంపై కేంద్ర మంత్రితో నేరుగా మాట్లాడి ప్రాజెక్టును అడ్డుకోవాలని

మిగితా 2లో

SBI Life
Apne liye. Apno ke liye.

FINANCIAL ADVISORS (PART/FULL TIME)

నియామకం జరుగుతున్నది

నెలకు 20,000 - 30,000 సంపాదన అవకాశం
కేవలం 5సం॥ పనిచేసి 30సం॥ NON STOP INCOME పొందే ఏకైక సదావకాశం

-: ఎవరు చేరవచ్చు :-
1. SSC / Inter / Degree చదువుకున్న చిట్‌ఫండ్ మరియు పోస్టల్ ఏజెంట్స్ / రిటైర్ / ప్రైవేట్ ఉద్యోగులు / గృహిణిలు, ఫైనాన్స్ సెక్టార్స్ లో వున్నవారు & వ్యాపారులు (25 సం॥ పైబడినవారు)
2. రోజుకు కేవలం 2గంటలు పనిచేసి సర్వీస్ అందించగలరు.

-: అవకాశాలు :-
1. Club Membership తో విదేశీ ప్రయాణ అవకాశం మరియు Free Personal & Medical Insurane
2. Long term Regular income పొందే అవకాశం
3. Utkarsh Scheme ద్వారా ఉద్యోగం పొందే అవకాశం

CONTACT US
90303 11703

# మళ్లీ అసైన్‌మెంట్ కమిటీలు

చేస్తామన్నారు. దేశానికే తలమానికంగా అత్యంత పారదర్శకమైన భూ భారతి రెవె న్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు ఇది చుట్టంగా పనిచేస్తుందన్నారు.

దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని అన్నారు.

నక్షాలు లేకుండా రాష్ట్రంలోని 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ఈ 413 గ్రామాల ప్రజలకు భూ భారతి చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దులను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేస్తామని అన్నారు. అందులో భాగంగానే పైలట్ ప్రాజెక్టు కింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేశామన్నారు.

**పంద్రాగస్టునాటికి భూ సమస్యలన్నింటికీ విముక్తి : పొంగులేటి**

దేశానికి ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిన విధంగానే వచ్చే ఆగస్టు నాటికి ధరణి నుంచి విముక్తి కల్పిస్తామని, భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపి రైతుల భూములకు భద్రత కల్పిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఆలోచనను ప్రజలపై రుద్దడం తమ ప్రభుత్వ విధానం కాదని, ప్రజల ఆలోచనలనే అమలు చేసే ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు వరకు పేదలకు పంచిందని, అటువంటి భూములను ధరణితో పేరుతో లక్షలాది ఎకరాలను తారుమూరు చేశారని, వీటిలో జరిగిన అక్రమాలను కూడా ప్రత్యేకంగా పరిశీలిస్తామని, అసైన్డ్ భూ హక్కుదారులకు కూడా పూర్తి హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

మనుషులకు ఆధార్‌లాగే భూములకు త్వరలో భూధార్ తీసుకువస్తామని చెప్పారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తా మని చెప్పారు. ప్రైవేట్ వ్యవస్థలో మొదటి విడత క్రింద రాష్ట్రంలో 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ అందించి వారికి లైసెన్స్ జారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒక రెవెన్యూ అధికారి ఉండే విధంగా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 556 మంది రెవెన్యూ అధికారులను రాబోయే నాలుగు రోజులలో నియమిస్తున్నట్లు తెలిపారు.

**నాట్లకు ముందే రైతు భరోసా జమ : తుమ్మల**

ఈ వర్షాకాలంలో నాట్లకు ముందే రైతు భరోసా పథకం కింద రైతుల అకౌంట్లల్లో ప్రభుత్వ సాయాన్ని జమ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటించారు. సాధారణంగా భూముల జోలికి వెళ్లేందుకు పాలకులు భయపడతారని, కానీ సిఎం రేవంత్ మాత్రం ధైర్యంగా కొత్త రెవెన్యూ చట్టాన్ని సాహసోపేతంగా తీసుకువచ్చారన్నారు.

ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎంఎల్‌ఏ మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జెడి ప్రసన్న లక్ష్మి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఆర్‌డిఓ నర్సింహారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నరేందర్.. సరండర్ అన్న ట్రంప్ : రాహుల్ గాంధీ

లొంగకుండా శతృదేశాన్ని విచ్చిన్నం చేశారని, అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా ధీమాగా నిలిచారని రాహుల్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎప్పుడూ అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఎన్నడూ లొంగదు అని ఆయన పేర్కొన్నారు.కాగా, రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర స్వరంతో స్పందించింది. రాహుల్ గాంధీ పాకిస్తాన్ గూఢచారి సంస్థ ఐఎస్ ఐ ప్రతినిధిలా మాట్లాడుతున్నారని, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ అధికార ప్రతినిధి తుహీన్ సిన్హా విమర్శించారు.మే నెలలో భారత్ – పాక్ మధ్య అకస్మాత్ గా కాల్పులు నిలిపివేయడంలో తామే కీలక పాత్రవహించామని ట్రంప్ పదేపదే ప్రకటించారు. ట్రంప్ అలాంటి పాత్ర పోషించలేదని భారత దేశం గట్టిగా చెప్పినప్పటికీ, ట్రంప్ మాత్రం తమవల్లనే యుద్ధం అర్ధాంతరంగా ఆగిందని అంటూ వచ్చారు. అమెరికా కోర్టులోనూఇదే వాదన వినిపించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ సంచలన కామెంట్స్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత్–పాకిస్తాన్ కాల్పుల విరమణకు సంబంధించి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశం మేరకే మోడీ సరెండరయ్యారని రాహుల్ గాంధీ ఆరోపించారు.మంగళవారం భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో జరిగిన పార్టీ సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ.. స్వల్ప ఒత్తిడి కూడా వారిని భయభ్రాంతులకు గురిచేసి పారిపోయేలా చేస్తుందని బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్‌ను ఎద్దేవా చేశారు. "బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ నాయకులపై కొంచెం ఒత్తిడి తెచ్చినా, వారు భయపడి పారిపోతారు. డొనాల్డ్ ట్రంప్ అక్కడి నుండి ఫోన్ చేసి.. నరేందర్.. లొంగిపోండి అని అన్నారు. ఇక్కడ, నరేంద్ర మోడీ 'ఎస్ సార్' అని యుద్ధం విరమించుకున్నారు" అని రాహుల్ అన్నారు. 1971 సంక్షోభ సమయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీని గుర్తు చేస్తూ.. యుఎస్ సెవెంత్ ఫ్లీట్ ముందుకు సాగినప్పుడు.. ఆమె 'నేను చేయవలసినది నేను చేస్తాను' అని అన్నారని రాహుల్ పేర్కొన్నారు. "ఇది బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తుల లక్షణం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి వారికి లొంగిపోయే లేఖలు రాసే అలవాటు ఉంది. కాంగ్రెస్ పార్టీ లొంగిపోదు. గాంధీజీ, నెహ్రూజీ, సర్దార్ పటేల్జీ – వీరు లొంగిపోయే వ్యక్తులు కాదు, అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తులు" అని రాహుల్ గాంధీ అన్నారు.

# కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు చీవాట్లు

ఆశ్రయిస్తున్నారని కోర్టు చెప్పినట్లు లైవ్ లా నివేదిక పేర్కొంది. కమల్ హాసన్ ఏ ప్రాతిపదికన ఈ ప్రకటన చేశారని కోర్టు నిలదీసింది. మీరు చరిత్రకారుడా.. భాషా వేత్త నా.. ఏ ప్రాతిపదికన ఈ వ్యాఖ్యలు చేశారని ప్రశ్నించింది. మే నెల చివరి వారంలో చెన్నైలో థగ్ లైఫ్ చిత్రం ఆడియో విడుదల సందర్భంగా కమల్ హాసన్ కన్నడ భాష తమిళం నుంచి పుట్టింది అని చేసిన వ్యాఖ్య వివాదానికి దారితీసింది. ఈ వ్యాఖ్యపై కర్ణాటకలో నిరసనలు వెల్లువెత్తాయి. జూన్ 5న థగ్ లైఫ్ అనే సినిమా థియేటర్లలో రిలీజ్ కావలసి ఉంది. కాగా, నిజం చెప్పినందుకు క్షమాపణ చెప్పాలా అంటూ కమల్ హాసన్ నిరాకరించారు. కమల్ వ్యాఖ్యలకు నిరసనగా కర్ణాటకలో థగ్ లైఫ్ సినిమా విడుదలను అడ్డుకోవాలని కర్ణాటక ఫిల్మ్ పరిశ్రమ ప్రముఖులు నిర్ణయించడంతో అ సినిమా విడుదలకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ కమల్ హాసన్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.

**క్షమాపణ చెప్పాలన్న హైకోర్టు**

75 ఏళ్ల క్రితం రాజ్ గోపాల్ ఆచార్య అనే వ్యక్తి ఇలాంటి ప్రకటన చేసిన విషయాన్ని ప్రస్తావించిన కర్ణాటక హైకోర్టు ఆచార్య క్షమాపణ చెప్పినట్లే .. కమల్ హాసన్ కూడా క్షమాపణ చెప్పడం సముచితమని పేర్కొంది. మణిరత్నం సినిమా నిర్మించారని చెబుతున్న మీకు దాని ప్రాముఖ్యత తెలుసు. కానీ మీరు ప్రత్యక్షంగా ఎలాంటి క్షమాపణ చెప్పలేదని హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. వాక్ స్వాతంత్రం, భావప్రకటనా హక్కు ఉన్నా.. అది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉపయోగించకూ డదని హైకోర్టు హితవు చెప్పింది.

# బనకచర్లను ఒప్పుకోం

కోరినట్లు వివరించారు. తమ అభ్యంతరాలను కేంద్రానికి తెలియచేశామని, ఈ అంశంపై సరైన సమయంలో స్పందిస్తామని ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే ఇటువంటి ప్రాజెక్టుల విషయంలో ఏ మాత్రం రాజీపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్ర ఆర్థిక శాఖ ప్రత్యేక సమావేశం : కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పోలవరం–బనకచర్ల రివర్ లింక్ ప్రాజెక్ట్ డీపీఆర్ పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. రూ.81,000 కోట్లతో నిర్మించాలని ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తోంది. ఈ సమావేశంలో పోలవరం– బనకచర్ల రివర్ లింక్ ప్రాజెక్ట్ డీపీఆర్( డిటేయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్)పై చర్చించినట్లు సమాచారం. రూ.81 వేల కోట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడానికి ఏపీ ప్రయత్నం ప్రయత్నాలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రాజెక్ట్‌తో కలిగే ప్రయోజనాలు వివరిస్తూ డీపీఆర్ రూపొందించారు. ఈ నేపథ్యంలో జూన్ 2న న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు.

ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు ఏపీ అధికారులను ప్రశ్నించగా వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు తెలుస్తుంది. అయితే బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ వ్యతిరేకిస్తోంది. ఈ అంశాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరోవైపు సముద్రంలోకి వెళ్లే జలాలు మాత్రమే వినియోగించుకుని జనకచర్ల రూపొందించామని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఇందులో తెలంగాణకు అభ్యంతరమేంటని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సైతం ప్రశ్నించారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ కోరిన పూర్తి వివరాలను ఏపీ నీటి పారుదల, ఆర్థిక శాఖల అధికారులు సమర్పించినట్లు తెలిసింది.

# గాజాలో 27 మందిని కాల్చి చంపేసిన ఇజ్రాయెల్ దళాలు

మానవతా సహాయక పంపిణీ కేంద్రంకు వెళుతున్న జనులపై మంగళవారం ఇజ్రాయెల్ దళాలు కాల్పులు జరిపి కనీసం 27 మందిని పొట్టనబెట్టుకుంది. మూడు రోజుల్లో ఇలాంటి ఘటన జరగడం ఇది మూడోది. ఇదిలావుండగా నిర్దేశించిన మార్గంలో కాకుండా వేరే మార్గంలో తమ దళాలను సమీపించిన, హెచ్చరిక కాల్పులను కూడా లెక్కచేయని 'కొంత మంది అనుమానితులను' లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. గాజా దక్షిణ ప్రాంతంలోని సహాయ కేంద్రం వద్ద మానవతా సహాయ పంపిణీ కార్యక్రమం జరుగుతున్నప్పుడు ఈ కాల్పులు జరిగాయి. రఫాలోని గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్(జిహెచ్‌ఎఫ్) మానవతా సహాయ పంపిణీ కేంద్ర సమీపంలో ఈ దాడులు జరిగాయి. కాగా ఆకలితో అలమటిస్తున్న పౌరులపై ఇజ్రాయెల్ దళాలు ఇలా దాడులు చేయడాన్ని హమాస్ తీవ్రంగా ఖండించింది.

మంగళవారం ఉదయం జరిపిన కాల్పుల్లో కనీసం 27 మంది చనిపోయారని గాజా ఆరోగ్య మంత్రిత్వ రికార్డుల శాఖకు చెందిన జహెర్ అల్‌వహీది తెలిపారు. రఫాలోని ఫీల్డ్ హాస్పిటల్‌లో ఇప్పటి వరకు 184 మంది గాయాలతో చేరారని, వారిలో 19 మంది ఆసుపత్రికి వచ్చేలోగా గాయాలతో చనిపోయారని, మరో ఎనిమిది మంది ఆసుపత్రికి వచ్చాక గాయాలతో చనిపోయారని రెడ్‌క్రాస్ అంతర్జాతీయ కమిటీ ప్రతినిధి హిషాం మ్హన్నా తెలిపారు.

ఇక చనిపోయిన 27 మంది భౌతిక కాయాలని ఖాన్ యూనిస్‌లోని నాసర్ హాస్పిటల్‌కు తరలించారు. సహాయ పంపిణీ కేంద్రం వద్ద తమకు ఎలాంటి పంపిణీ జరగలేదని, అయితే ఏమీ పొందకుండానే తిరిగి వస్తుండగా ఇజ్రాయెల్ దళాలు తమపై నలువైపులా నుంచి కాల్పుల జరిపిందని రషా అల్‌నహాల్ అనే ప్రత్యక్షసాక్షి తెలిపింది.

ఇదిలావుండగా మరింత మంది ఇజ్రాయెలీ బందీలను విడుదల చేయడానికి హమాస్ ఒప్పుకోకపోవడంతో ఇజ్రాయెల్, హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మార్చిలో ఇజ్రాయెల్ తృణీకరించింది.

ఇజ్రాయెల్ దాడుల్లో 2023 అక్టోబర్ 7 నుంచి ఇప్పటి వరకు 54వేల పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు.

# గుండెజబ్బుల ప్రమాదం పెంచుతున్న కరోనా..!

## చిన్నపాటి లక్షణాలు కూడా డేంజరేనంటున్న స్టడీస్..!

కరోనా మహమ్మారి 2019 సంవత్సరంలో చైనాలో వెలుగులోకి వచ్చింది. తక్కువ సమయంలోనే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. కొంతకాలంగా సైలెంట్ అయిన వైరస్.. ఇటీవల మళ్లీ విరుచుకుపడుతున్నది. మహమ్మారి వెలుగులోకి వచ్చినప్పటి నుంచి పలు అధ్యయనాలు కరోనా వైరస్ శ్వాసకోశ వ్యాధులకు కారణమైనప్పటికీ.. శరీరంలోని అనేక భాగాలపై దుష్ప్రభావం కలిగిస్తుందని తెలిపాయి. కరోనావైరస్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు నిర్వహించారు. ఇటీవలి ఓ అధ్యయనంలో కొవిడ్‌తో గుండె సంబంధిత సమస్యలతో మరణాలు వేగంగా పెరిగినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు, కార్డియాకరెస్ట్ కేసులు పెరిగాయని పలు నివేదికలు పేర్కొన్నాయి.

**కొవిడ్ కొత్త కోడ్ ఏంటి..?**

వైరస్ వెలుగులోకి వచ్చాక గుండె సంబంధిత మరణాలు పెరిగినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మసాచుసెట్స్‌లో మరణించిన దాదాపు 1.28లక్షల మంది మరణ ధ్రువీకరణపత్రాల డేటాను పరిశోధకుల బృందం విశ్లేషించి హెచ్చరికలు జారీ చేశారు. మహమ్మారి నుంచి 2020 నుంచి 2023 మధ్య గుండె సంబంధిత మరణాల రేటు గణనీయంగా ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగంలో ప్రొఫెసర్, రీసెర్చ్ డైరెక్టర్ జాసన్ హెచ్ వాస్పీ




మాట్లాడుతూ కరోనా ఇన్ఫెక్షన్ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేసిందని గత అధ్యయనాలు స్పష్టం చేశాయన్నారు. వైరస్ ప్రారంభం నుంచి గుండెపోటు, కార్డియాకరెస్ట్‌తో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు గుర్తించామన్నారు. మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్‌తో ఆసుపత్రిలో చేరే వారి సంఖ్య 20–34శాతం తగ్గిందని ఆసుపత్రి డేటా చూపిస్తుందని, అయితే గుండెపోటు మరణాలు పెరిగాయని.. మహమ్మారి సమయంలో ఇతర ఆరోగ్య సేవల్లో లోపాన్ని హైలెట్ చేస్తుందని అధ్యయనాలు పేర్కొన్నాయి.

**ఆందోళన.. అనారోగ్యం!**

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఓ నివేదిక కోవిడ్–19 బాధిత వ్యక్తులు భవిష్యత్‌లో మూడేళ్ల తర్వాత ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా గుండెపోటు, స్ట్రోక్, అకాల మరణాలు సంభవించే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. లాస్ ఏంజిల్స్‌లోని సదరన్ కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో పబ్లిక్ హెల్త్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ హూమన్ అల్లే మాట్లాడుతూ.. పాజిటివ్ పరీక్షించినప్పటికీ తీవ్రమైన లక్షణాలు కనిపించని వారికి కూడా హృదయ సంబంధ సమస్యల ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. కరోనావైరస్ కొంతమంది వ్యక్తులకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తున్నట్లు కనిపిస్తోందని పరిశోధకులు పేర్కొన్నారు.

**మట్టి తింటున్నాడు టీ ప్రమాదమా?**

కరోనా ఇన్ఫెక్షన్ మన శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే విషయంపై అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న శాస్త్రవేత్తల బృందం ఇటీవల అధ్యయనంలో ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించి ంది. గర్భదారణకు ముందు, గర్భదారణ సమయంలో కొవిడ్ ఇన్ఫెక్షన్ సంభవిస్తే.. గర్భం దాల్చిన 20వ వారానికి ముందు గర్భస్రావం అయ్యే ప్రమాదం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. గర్భధారణ సమ యంలో కరోనా ఇన్ఫెక్షన్ గర్భస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతు ందని అధ్యయనాలు చెబుతున్నాయని అమెరికాలోని హ్యూస్టన్‌కు చెందిన ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ మైకేలా సాండోవల్ చెప్పారు. ఈ క్రమం లో మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# పాక్‌లో భూకంపం.. తప్పించుకున్న 200 పైగా ఖైదీలు



పాకిస్థాన్‌లోని బఛా జైలు పరిసర ప్రాంతంలో భూకంపం రావడంతో 200లకు పైగా ఖైదీలు తప్పించుకున్నారు. సోమవారం ఇక్కడ మూడుసార్లు భూమి కంపించింది. దీంతో జైలులోని కొన్ని గోడలకు పగుళ్ల రాగా.. కొన్ని కూలిపోయాయి. ఈ క్రమంలో 600 నుంచి వెయ్యి మంది ఖైదీలను బ్యారక్‌ల నుంచి వేరే ప్రాంతానికి అధికారులు తరలిస్తుండగా.. ఖైదీలు తప్పించుకున్నారు. పలువురు అధికారుల వద్ద ఉన్న తుపాకులు తీసుకొని కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒక ఖైదీ మృతి చెందగా.. నలుగురు అధికారులు గాయపడ్డారు. ఖైదీల పరారీతో అప్రమత్తమైన అధికారులు తిరిగి ఖైదీలను పట్టుకొనేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకూ 80 మందిని పట్టుకున్నామని.. అందుకు స్థానికుల సహాయం తీసుకున్నట్లు ఓ అధికారి తెలిపారు. ఈ జైలులో ఎక్కువ శాతం మాదకద్రవ్యాల సంబంధిత కేసుల్లోని నేరస్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారని మరో అధికారి తెలిపారు. పారిపోయిన వారిలో డ్రగ్స్ నేరస్థులు, మానసికంగా సరిగా లేని వారే అని ఎక్కువ ఉన్నారన్నారు.

# దేశంలో 4026కు చేరుకున్న కరోనా కేసులు

ఐదుగురిలో కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో ఒక్కొక్కరి చొప్పున, మహారాష్ట్రలో ఇద్దరు ఉన్నారు. వ్యాధి సంక్రమణ తీవ్రతను గమనిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. పశ్చిమ, దక్షిణ ప్రా ంతాలలో నమూనాల జన్యు శ్రేణిని పరిశీలించినప్పుడు, ప్రస్తుత కేసుల పెరుగుదలకు దారితీసిన వైవిధ్యాలు అంతగా తీవ్రమైనవి కావని, అవి ఓమిక్రాన్ ఉపవైవిధ్యాలు(సబ్ వేరియంట్స్)కు చెందనవి మాత్రమేనని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బెహ్ల్ తెలిపారు. మేము కనుగొన్న నాలుగు రకాలు ఓమిక్రాన్ ఎల్‌ఎఫ్.7, ఎక్స్‌ఎఫ్‌జి, జెన్.1, ఎన్‌బి 1.8.1 ఉపరకాలు (సబ్ వేరియంట్స్). మొదటి మూడు రకాల కేసులు పెద్ద సంఖ్యలో కనుగొనట్టు ఆయన వివరించారు. 'జాగురుకతతో ఉండండి, అంతేకాని ఆందోళన చెందాల్సిన పనిలేదు' అని డాక్టర్ బెహ్ల్ అన్నారు.

# ఎర్రగడ్డ ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్

**- ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి**

**- విషమం 70మంది మానసిక రోగులకు అస్వస్థత**



ఫుడ్ పాయిజన్ కావడంతో ఓ మానసిక రోగి మృతిచెందిన సంఘటన ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో మంగళవారం చోటుచేసుకుంది. మరోముగ్గురు సతీష్ (33), కరుణ్ రెడ్డి (35), ఎల్లయ్య (43) పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో ఉన్న రోగులు 70మందికి భోజనం చేసిన తర్వాత వాంతులు చేసుకుని అస్వస్థతకు గురికావడంతో వెంటనే సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. ఇందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అందులో చికిత్స పొందుతూ కరుణ్ అనే మానసిక రోగి మృతిచెందగా, మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, డిఎంహెచ్ఓ వెంకటి ఆస్పత్రిలో చికి త్స పొందుతు వారిని పరామర్శించారు. వైద్యులను ఆడిగి వారి ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా మానసిక రోగుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌ఎంఓ ఫిర్యా దు మేరకు ఎస్‌ఆర్ నగర్ పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయిన మానసిక రోగి గుండెపోటు(కార్డియాక్ అరెస్)తో చనిపోయారని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఫుడ్ పాయిజన్ అయిన 35 మంది మానసిక రోగులు చికిత్స అందించామని, వారందరూ ఆరోగ్యంగానే ఉన్నారని పేర్కొన్నారు.

# ఆ మాత్రలు.. అసలే వద్దు!



గర్భ నిరోధక మాత్రలు తీసుకొనే మహిళల్లో క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తాజా పరిశోధన ఒకటి వెల్లడించింది. సింథటిక్ ఈస్ట్రోజన్, ఎథినిల్ ఈస్ట్రడియాల్, ప్రొజెస్టిరాన్ ఉండే ఈ మాత్రలు.. ఆడవాళ్ల ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని సదరు సర్వే హెచ్చరించింది. మెదడుకు రక్త ప్రవాహం తగ్గడం వల్ల వచ్చే క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్‌తోపాటు అనేక అనారోగ్య సమస్యలను తెచ్చిపెడుతుందని చెబుతున్నది. 'యూరోపియన్ స్ట్రోక్ ఆర్గనైజేషన్'లో ఈ సర్వేకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 18 నుంచి 49 ఏళ్ల వయసు మహిళల్లో క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్ రావడానికి గల కారణాలపై యూరోపియన్ యూనియన్‌కు చెందిన పరిశోధకులు ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఇందులో 13 వేర్వేరు యూరోపియన్ దేశాల నుంచి క్రిప్టోజెనిక్ ఇస్కిమిక్ స్ట్రోక్ ఉన్న 608 మంది రోగులు పాల్గొన్నారు. వారి హెల్త్ ట్రాక్‌ను క్షుణ్నంగా పరిశీలించిన అధ్యయనకారులు.. మిగతా వారితో పోలిస్తే గర్భ నిరోధక మాత్రలు వాడిన మహిళలకు క్రిప్టోజెనిక్ స్ట్రోక్ వచ్చే అవకాశం మూడురెట్లు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఇక గర్భధారణ నివారణకు మాత్రలు తీసుకోవడం కేవలం తాత్కాలిక పద్ధతి మాత్రమేననీ, అయినా కొందరు వీటిని తరచుగా తీసుకుంటున్నారని వారు వెల్లడించారు. ఫలితంగా మహిళల్లో అనేక రకాల సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయని చెబుతున్నారు. ఈ మాత్రలు మహిళల శరీర పనితీరును తీవ్రంగా ప్రభావితం చేస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని తీసుకున్న తర్వాత కొందరిలో తీవ్రమైన ఒత్తిడి కనిపిస్తుంది. వికారం, తలనొప్పి లాంటి సమస్యలు వేధిస్తాయి. హార్మోన్లలో అసమానతలు ఏర్పడి.. రుతుక్రమంలోనూ మార్పులు వస్తాయి. అధిక రక్తస్రావం, ఎక్కువ రోజులపాటు రుతుస్రావం లాంటి సమస్యలు ఏర్పడుతాయి. ఇక వీటిని ఎక్కువగా తీసుకుంటే.. భవిష్యత్తులో పిల్లలు పుట్టే అవకాశం లేకుండాపోయే ప్రమాదం కూడా ఉందని అధ్యయనకారులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఈ మాత్రలను తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి తెలుసుకున్న తర్వాతే.. వీటిని వాడాలని అంటున్నారు.

సత్యమేవ జయతే

బుధవారం 04 జూన్ 2025

## దివ్యాంగులు, వయో వృద్ధులకు శిబిరం




సత్యమేవ జయతే -జడ్చర్ల,మహబూబ్నగర్ జిల్లాఅలిన్కో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పరికరాలు అందజేత మహబూబ్ నగర్ ఎంపీ డికె అరుణ గారి సహకారంతో మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ మహబూబ్ నగర్ జిల్లా, అలింకో ఆర్గనైజేషన్ హైదరాబాద్ దివ్యాంగులు వయో వృద్ధులకు చలన సహాయ పరికరములు/ అవయవ పరికరములు సరఫరా చేయుటకు గుర్తింపు శిబిరములు ఏర్పాటు చేయనున్నారు. ఈ శిబిరంలో శారీరక వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్, చంక కర్రలు, వీల్ చైర్లు, బధిరులకు, వినికిడి యంత్రాలు, అంధులకు చేతి కర్రలు, బుద్ధి మ్నాంద్యులకు టిఎల్ఎమ్ కిట్స్ అందజేయుటకు గుర్తింపు శిబిరం నిర్వహించబడును. దివ్యాంగులు వయోవృద్ధులు జడ్చర్ల దగ్గర మండలాల వారు హాజరు కాగలరు. గమనిక: లిగత సంవత్సరము అక్టోబర్ 2024లో జరిగిన ఆలింకొ క్యాంపు హాజరైన వారు ఈ శిబిరానికి అనర్హులు. అర్హులైన దివ్యాంగులు వయో వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మనవి.. సదా భారత్ మాత సేవలో. బిజెపి బాలా నగర్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్

## ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలి. వికారాబాద్ జిల్లా కలెక్టర్. ప్రతీక్ జైన్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన విధంగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలని ఆయన అన్నారు..

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం: చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లానవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలోని రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, రైతు లబ్ధిదారులకు వరి విత్తనాలను పంపిణీ చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లోని అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## నేడు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పుట్టినరోజు. ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలి.



వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్క యాదగిరి... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా వికారాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నట్లు వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు బక్క యాదగిరి అన్నారు ఆయన మాట్లాడుతూ వికారాబాద్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి వ్యక్తి ప్రసాద్ కుమార్ అని గుర్తు చేశారు వికారాబాద్ జిల్లా నియోజకవర్గం మండల పట్టణ ప్రజలందరూ వచ్చి స్పీకర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపాలని కోరారు..

## రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..






సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.మంగళవారం వికారాబాద్ మండల, మున్సిపల్ పరిధిలోని ఎర్రవల్లి , ఆలంపల్లిలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు కావాల్సిన సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు. సాదా బైనామా, పిఓపి, భూ విస్తీర్ణం లో మార్పులు, చేర్పులు, పాసు పుస్తకాల అందజేత తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సాధించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల నమోదు రిజిస్టర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారు ఇండ్ల నిర్మాణాలు చేపట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి చెల్లింపులపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర , తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## నిజామాబాద్‌లో చైన్ స్నాచింగ్.. బైక్‌పై వచ్చి మంగళసూత్రం తెంచుకెళ్లిన దుండగులు



సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది. ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 300 క్వార్టర్స్ ఏరియా గోశాల ముందు గల సావిత్రి అనే మహిళ మెడలో నుంచి దుండగులు పుస్తెలతాడు తెంచుకొని పరారయ్యారు. మంగళవారం ఉదయం సావిత్రి తన ఇంటి ముందు వాకిలి ఊడుస్తున్నది. అదేసమయంలో పల్సర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడు తెంచుకొని పరారయ్యారు. బాధితురాలు గట్టిగా అరిచినప్పటికీ దుండగులు ఎవరికి చిక్కకుండా పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దుండగుల కోసం గాలింపు చేపట్టినట్టు ఐదో టౌన్ ఎస్ఐ గంగాధర్ తెలిపారు. పల్సర్ బైక్‌పై వచ్చిన దుండగులలో ఒకరు ఎరుపు రంగు, మరొకరు తెలుపు రంగు అంగీలు ధరించినట్లుగా పోలీసులకు ఆనవాళ్లు లభించాయి. అంతేకాకుండా దుండగులు గుర్తుపట్టకుండా టోపీలు ధరించారు.

## రెవెన్యూ సదస్సులకు ప్రజాదరణ కరువు.. కన్నెత్తి చూడని జనాలు



సత్యమేవ జయతే - ఖమ్మం
ఖమ్మం : భూసమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులకు ప్రజాదారణ కరువైంది. మొదటిరోజు ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రం (కారేపల్లి), గిద్దవారిగూడెం, వెంకిట్యాతండాలో గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణలలో అధికారులు అట్టహాసంగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశారు. దరఖాస్తుదారుల రాక కోసం అధికారులు కళ్లల్లో ఒత్తులు పెట్టుకుని ఎదురుచూస్తున్నారు. రెవెన్యూ సదస్సులు ఉన్నట్లు సంబంధిత శాఖ అధికారులు ప్రచారం చేయకనో లేక ఈ సదస్సుల వల్ల ఎటువంటి ఉపయోగం లేదనో ప్రజలు మాత్రం సదస్సులు నిర్వహించే వేదిక వైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో రెవెన్యూ సిబ్బంది ఖాళీగా కూర్చోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

## అంగన్‌వాడీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువు.. పిల్లలను బడికి పంపేందుకు నిరాకరిస్తున్న తల్లిదండ్రులు

సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : ఖమ్మం జిల్లా సింగరేణి మండల వ్యాప్తంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 132 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. కొన్ని సెంటర్లు చిన్నారులతో కలకలలాడుతుండగా కొద్ది గ్రామాలలోని సెంటర్లలో మాత్రం 3 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులు ఉన్నప్పటికీ అక్కడి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా బోసిపోతున్నాయి. కొన్ని సెంటర్లలో పని చేసే సిబ్బంది ప్రవర్తన సరిగా లేకపోవడంతో పిల్లల తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలకు పంపడానికి మక్కువ చూపడం లేదు. దీనికితోడు పలువురు సిబ్బంది అంగన్‌వాడీ కేంద్రాలలో ఉంటూనే ఇతర మార్గాల్లో ఆదాయం వచ్చే వ్యాపారాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై కామేపల్లి కారేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి(సీడీపీఓ) దయామణిని 'నమస్తే తెలంగాణ' వివరణ కోరగా.. వేసవి సెలవుల తర్వాత జూన్ 2 నుంచి అంగన్‌వాడీ కేంద్రాలను పునఃప్రారంభించినట్లు తెలిపారు. సింగరేణి మండల వ్యాప్తంగా 8 మంది టీచర్లు, 62 మంది ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. కొన్ని సెంటర్లలో పిల్లలు ఉన్నప్పటికీ అంగన్‌వాడీ కేంద్రాలు ఖాళీగా ఉంటున్నాయన్న విషయం తమ దృష్టికి కూడా వచ్చినట్లు చెప్పారు. రెండు మూడు రోజుల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో సమావేశం ఏర్పాటు చేస్తామని, ప్రీస్కూల్ పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే విధంగా వారికి బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో ప్రీస్కూల్ పిల్లలు ఉండి కూడా అంగన్‌వాడీకి రాని వారిని సెంటర్లకు వచ్చే విధంగా కృషి చేయని సిబ్బందికి హెచ్చరికలు జారీ చేస్తానన్నారు.



## గద్వాలలో అర్ధరాత్రి కలకలం.. ఇండ్ల మధ్యకు వచ్చిన మొసలి



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : గద్వాల పట్టణంలో మొసలి కలకలం సృష్టించింది. సోమవారం అర్ధరాత్రి పట్టణంలోని హమాలీ కాలనీలో ఉన్న ఓ ఇంటి ఆవరణలోకి మొసలి వచ్చింది. దానిని చూసి శునకాలు పెద్దపెట్టున మొరుగుతూ అనుసరిడంతో.. మేల్కొన్న స్థానికులు మొసలిని చూసి భయాందోళనలకు గురయ్యారు. కాలనీవాసులంతా కలిసి దానిని బంధించారు. అటవీ అధికారులు సమాచారం అందించారు. దానిని సురక్షిత ప్రాంతాల్లో వదలాలని కోరుతున్నారు.

గత నెల 17న నారాయణపేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని కూసుమూర్తి గ్రామ శివారులోని భీమా నదిలో మొసలి ఓ రైతును లాక్కెళ్లిన విషయం తెలిసిందే. గ్రామానికి చెందిన తిప్పన్న అనే రైతు.. నది సమీపంలోని తన పొలానికి సాగునీటి కోసం మోటార్ ఫుట్‌వాల్‌ను సరిచేసేందుకు నీటిలోకి దిగాడు. ఈ క్రమంలో తిప్పన్నపై హఠాత్తుగా దాడి చేసిన మొసలి నీటిలోకి లాక్కెళ్లింది.

## ఐడీఏ బొల్లారంలో ఏటీఎం చోరీకి విఫల యత్నం..

సత్యమేవ జయతే : సంగారెడ్డి

సంగారెడ్డి : రాష్ట్రంలో ఏటీఎంలలో వరుస చోరీలు జరుగుతున్నాయి. రక్షణ లేని ఏటీఎం కేంద్రాలే లక్ష్యంగా దోపిడీలకు పాల్పడుతున్నారు. గతవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారంలో ఏటీఎంలో చోరీకి దుండగుడు విఫలయత్నం చేశాడు. సోమవారం అర్ధరాత్రి బొల్లారంలోని ఏటీఎంనే ధ్వంసం చేసేందుకు గుర్తుతెలియని వ్యక్తి ప్రయత్నించాడు. అయితే అలారం మోగడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.కాగా, మే 30న హుజూర్‌నగర్‌లోని లింగగిరి రోడ్డులో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను ధ్వంసం చేసిన దుండగులు రూ.20 లక్షలు ఎత్తుకెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున 2.40 గంటల సమయంలో ఫార్చునర్ కారులో వచ్చిన దుండగులు ఏటీఎం కేంద్రంలోకి ప్రవేశించి.. కటింగ్ మిషన్‌తో ఏటీఎంను కట్ చేసి అందులో ఉన్న నగదు అపహరించారు. పోతూపోతూ ఏటీఎం మెషిన్‌ను కాల్చేశారు. కేవలం 15 నిమిషాల్లోనే దొంగతనం చేయడం గమనార్హం.



## పదకొండు దాటినా తెరుచుకోని తహసీల్దార్

సత్యమేవ జయతే – యాచారం

యాచారం : ఉదయం 11గంటలు దాటినా యాచారం మండల తహసీల్దార్ కార్యాలయం తలుపులు తెరుచుకోలేదు. రోజూ మాదిరి ఉదయం 9 గంటలకు తెరుచుకోవాల్సిన తహసీల్దార్ కార్యాలయం 11 గంటలు దాటినా తాళం వేసి ఉండటం గమనార్హం. తహసీల్దార్ కార్యాలయం తెరుచుకోక పోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు అధికారుల కోసం ఎదురుచూపులు చూసారు. అయితే భూభారతి రెవెన్యూ సదస్సులు ఉన్నాయనే సాకుతో అటెండర్లు సైతం కార్యాలయాన్ని సకాలంలో తెరవకపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకునే సమయంలో విద్యార్థులు కులం, ఆదాయం, రెసిడెన్సీ, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలకోసం వస్తే అధికారులు లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ సదస్సులు కొనసాగినప్పటికీ కార్యాలయంలో జరిగే పనులు యధావిధిగా జరిగేలా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## కూకట్‌పల్లిలో అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్ట్..

### నిందితుల్లో కానిస్టేబుల్

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ – కూకట్‌పల్లిలో అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా పట్టుబడింది. డ్రగ్స్ కేసులో ఐదుగురిని సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముఠా నుంచి రూ.2 కోట్ల విలువైన 840 గ్రాముల కొకైన్, ఎఫిడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముఠా సభ్యులు ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తరలిస్తున్నారని పోలీసులు తెలిపారు. నిందితుల్లో ఒకరు తిరుపతికి చెందిన కానిస్టేబుల్ గుణశేఖర్‌గా గుర్తించామన్నారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడని వెల్లడిచారు. అతనికోసం గాలిస్తున్నామని తెలిపారు.



## ఒకే రోజు 141 లారీలు.. రాష్ట్రంలోకి భారీగా ఉల్లిగడ్డ దిగుమతి





– హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్రంలో మునెప్పుడూ లేనివిధంగా భారీగా ఉల్లి దిగుమతి అయ్యింది. ఉల్లిగడ్డ పంట దిగుబడి సీజన్ అయిన ఏప్రిల్, మే నెలల్లో పొరుగు రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి దిగుమతి కావడం సహజమే. అయితే ఈసారి జూన్ నెలలో కూడా భారీగా ఉల్లి దిగుమతులు జరుగుతున్నాయి. సోమవారం ఒక్కరోజే హైదరాబాద్‌లో ప్రధాన మార్కెట్ అయిన మలక్‌పేట గంజ్‌కు 141 లారీల ఉల్లిగడ్డ దిగుమతి జరిగినట్టు అధికారులు తెలిపారు.అయితే అందులో 105 లారీల ఉల్లి ఒక్క మహారాష్ట్ర నుంచి దిగుమతి కావడం గమనార్హం. వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 43 వేల ఉల్లి బస్తాలు నగరానికి చేరాయి. కాగా ఈ దిగుమతి అయిన ఉల్లి క్వింటాలుకు రూ.1500 నుంచి రూ .1800గా పలుకుతోంది. అయితే బహిరంగ మార్కెట్లో మాత్రం అంతకురెట్టింపు ధరకు కొనుగోలు చేయవలసి వస్తున్నదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఇల్లందులో ఘనంగా హరీశ్‌రావు పుట్టినరోజు వేడుకలు.. అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



సత్యమేవ జయతే : ఇల్లందుఇల్లందు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అజ్మీరా బావ్ సింగ్ నాయక్, దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో హరీశ్‌రావు పేరుపై ప్రత్యేక అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని, బీఆర్ఎస్ పార్టీకి విస్తృత సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం జగదాంబ సెంటర్‌లో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, 11వార్డు మాజీ కౌన్సిలర్ జేకే శ్రీను, టీబీజీకేఎస్ నాయకులు ఎస్ రంగనాథ్, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, మునిగంటి శివ, కడంగంచి వీరస్వామి, ఎస్కే చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, రామ్ లాల్ పాసి, అజ్మీర నరేష్, గుగులోతు సోమన్న, భూక్య నందు, బోడ రమేష్, గుగులోత్ శ్రీనివాసు, మాలోత్ రాము, అజ్మీర రాందాస్, భూక్య శ్రీను, ధరావత్ రమేష్, నెమలి నిఖిల్, ములుగుండు ఉపేందర్, ఈదుల ముత్తయ్య, బజారు సత్యనారాయణ, వార రమేష్, ఎస్కే ఇమ్రాన్, పూర్ణాచారి, వీర బాబు, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా బొచ్చు చందర్



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా పరకాలకు చెందిన బొచ్చు చందర్‌ను ఆ పార్టీ నియమించింది. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బొచ్చు చందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయకులు దాడబోయిన మీరస్వామికి బొచ్చు చందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పాలకుర్తి శ్రీనివాస్, నిట్టె బాలరాజు, చిన్నాల గోపాల్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును నిలదీసిన కాంగ్రెస్ నాయకులు



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చివరికి సొంత పార్టీ కార్యకర్తలు సైతం కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. తాజాగా ఐనవోలు మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో అర్హులైన కాంగ్రెస్ లబ్ధిదారులకు ఇండ్లు రాలేదంటూ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కాంగ్రెస్ కార్యకర్తలు నిలదీశారు. నిజమైన అర్హులకు కాకుండా ఇండ్లు, భూములు ఉన్న వారికే మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల లిస్టులో పేరు రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. నిజమైన లబ్ధిదారుల ఎంపిక కోసం రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు.

## కోమటిచెరువుపై హరీశ్‌రావు సైకత శిల్పం..




సత్యమేవ జయతే – సిద్దిపేట

సిద్దిపేట : బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పుట్టిన రోజు సందర్భంగా ఆయనపై ఉన్న అభిమానాన్ని పార్టీ నాయకులు వినూత్నంగా చాటుకున్నారు. సిద్దిపేటలోని కోమటి చెరువుపై హరీశ్‌రావు సైకత శిల్పం వేయించారు. పట్టణానికి చెందిన పార్టీ సీనియకులు మచ్చ వేణుగోపాల్.. కోమటి చెరువుపై హరీశ్‌రావు సైకత శిల్పం వేయించారు. మంగళవారం ఉదయం అక్కడే కేక్ కట్‌చేసి హరీశ్‌రావు జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాజనర్సు, పార్టీ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు, కోమటి చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## హుజరాబాద్‌లో ఘనంగా మాజీ మంత్రి హరీశ్ రావు పుట్టినరోజు వేడుకలు



సత్యమేవ జయతే – హుజరాబాద్‌హుజరాబాద్ : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పుట్టినరోజు వేడుకలు హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి హరీశ్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంచిపెట్టారు.

కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్పన్ గందె రాధిక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ఉమామహేశ్వర్, యాదగిరి, ముక్క రమేష్ , ముత్యం రాజు, మండల పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఐలయ్య కొలిపాక శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు చొల్లేటి కిషన్ రెడ్డి, పంజాల శ్రీధర్ గౌడ్, మైఖేల్ రాజేందర్, రాజు, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి భూభారతి.. పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య



సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి కార్యక్రమాలను నిర్వహిస్తుందని పెద్దపెల్లి ఆర్డీవో గంగయ్య అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ గంగారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులకు ఆర్డీవో గంగయ్య హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆర్ఐ లు నిహారిక, వహజతుల్లా, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## పేదలకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు : కాంగ్రెస్ నాయకుడు గోపాల్ నాయక్



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : పేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కడం లేదని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకుడు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ సింగరేణి మండలాధ్యక్షుడు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ సభ్యుడు వాంకుడోత్ గోపాల్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వెంకిట్యాతండా గ్రామ పంచాయతీకి 12 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో చాలామంది అనర్హులు ఉన్నట్లు తెలిపారు. ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన వారే పెత్తనాలు చలాయించి నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.

పేదలకు దక్కాల్సిన ఇందిరమ్మ ఇండ్లను కొంతమంది నాయకులు డబ్బులు తీసుకుని సంపన్నులకు అంటగడుతున్నట్లు ఆరోపించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న తనను కమిటీ సభ్యుడిగా చేర్చి తనకు తెలియకుండానే లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ విషయమై స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినట్లు, క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం జరిగేంత వరకు తాను పోరాడుతానని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్



సత్యమేవ జయతే – నాగర్‌కర్నూల్ నాగర్‌కర్నూల్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి, వీపీ గౌతమ్.. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలు, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ సంతోష్.. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, ఇందిరమ్మ ఇండ్ల రెండో దశలో ఎంపిక చేయనున్న లబ్దిదారుల వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.

# కొండగట్టు అంజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

సత్యమేవ జయతే – జగిత్యాల జగిత్యాల : జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానానికి మంగళవారం వేకువజామున నుండి భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పడుతుండగా, ప్రత్యేక దర్శనాలకు రెండు గంటలు పడుతుంది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో పాటు ఆలయంలోని సామూహిక వ్రత మండపంలో సత్యనారాయణ వ్రతాలు, ఆంజనేయస్వామికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజ, హారతి తదితర పూజాది కార్యక్రమాలను భక్తులు చేపట్టారు. అంజన్న ఆలయానికి మధ్యాహ్నం వరకు సుమారు 25 వేల మంది రాగా 10 లక్షల పై చీలుకు ఆదాయం సమకూరనున్నట్లు ఆలయ అధికార వర్గాలు వెల్లడించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ నేతృత్వంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాలను రోడ్లకు ఇరువైపులా పార్కింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీకాంత్ రావు, ఆలయ పర్యవేక్షకులు సునీల్ గౌడ్, నీలా చంద్రశేఖర్, పోలీస్ శాఖ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం : ఎంఈఓ రాజయ్య

కరీంనగర్ : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని ఎంఈఓ రాజయ్య అన్నారు. ఎస్‌జీటీ యూనియన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నాలుగో రోజులో భాగంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజుపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని నాణ్యమైన విద్యను పొందాలని గ్రామస్తులకు సూచించారు. కాగా, ప్రధానోపాధ్యాయులు పూసాల రజని తన కుమార్తెను తాను పనిచేస్తున్న ఇదే పాఠశాలలో 5వ తరగతిలో నమోదు చేశారు. వైకే ఫౌండేషన్ సభ్యులు సాయి మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించుటకు ముందు ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భూమేష్ ఎస్‌జీటీయూ రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్, యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుల కిషన్, తుల సుధాకర్ రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఊకంటి విజేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొరాజు రమణారెడ్డి, గోనె సత్యం, ఉపాధ్యాయులు రవీందర్, ఆంజనేయులు, పరశురాం, శ్రీలత, జయలు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా ఆయిల్ పామ్ హబ్‌గా మారాలి : మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : రాష్ట్రంలో పామాయిల్ సాగుకు పెరుగుతున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని, ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆయిల్ పామ్ పంటకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూల వాతావరణం ఉందని, ఇది రైతులకు స్థిర ఆదాయం కలిగించే లాంగ్‌టర్మ్ పంట అని పేర్కొన్నారు.

మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో వ్యవసాయ అధికారులతో పామాయిల్ సాగుపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆయిల్ పామ్ పంటను మరింత విస్తృతంగా సాగు చేయించాలని, ప్రతి రైతుకు పామాయిల్ మొక్కలు అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ పంట 25 నుంచి 30 ఏళ్ల జీవన కాలం కలిగి ఉంటుంది, ఇతర నూనె పంటల కంటే మూడు రెట్లు అధిక దిగుబడిని, తక్కువ నీటి వినియోగంతో పాటు వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు అత్యుత్తమ మార్గం కాబట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ



అధికారులు నేరుగా గ్రామాల్లోకి వెళ్లి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగవుతున్న పామాయిల్ పంటను చూసి రాష్ట్రం మొత్తం ఆశ్చర్యపోవాలి అని ఇది కేవలం పంట కాదు, భవిష్యత్ ఆదాయానికి బలం అని తుమ్మల వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మండల స్థాయి వ్యవసాయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, యర్ర వసంతరావు, కోటగిరి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉచిత కుట్టు శిక్షణ శిబిరం..

సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు రాణి రుద్రమ దేవి కుట్టు శిక్షణ కేంద్ర నిర్వాహకులు కటుకు ప్రవీణ్ తెలిపారు. రామగుండం స్థానిక 13వ డివిజన్ లో రాణి రుద్రమదేవి ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రంలో 45 రోజుల ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహిళాభివృద్ధికి ఆర్థికత చేకూరితే మరింత ముందుకెళ్లే అవకాశం ఉందని, ఇందుకు నా వంతు సహాయంగా ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి సుమారు 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణాలో ఇప్పించినట్లు తెలిపారు. ఈ శిక్షణలో మేము ఎంతగానో నేర్చుకొని మా వంతు సహాయంగా మేము ఆర్థికంగా ముందుకెళ్తామని మహిళా మణులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉచిత అబాకాస్ క్లాసులను కూడా స్టార్ట్ చేశామని, అబాకాస్ క్లాసుల ద్వారా పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని భావిస్తూ కటుకు ప్రవీణ్ ఇంత మంచి కార్యక్రమాలకు పూనుకున్నారని పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ ఫౌండేషన్ అధినేత నసీమా బేగం, శిక్షకురాలు రేష్మ, అధిక సంఖ్యలో బస్తీవాసులు, మహిళలు పాల్గొన్నారు.



## మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు.

సత్యమేవ జయతే, జూన్ 03, కుత్బుల్లాపూర్ ప్రతినిధి:– తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా జర్నలిస్టులకు శిక్షణా తరగతులు ఈ నెల 9, 10వ తేదీలలో నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి యన్. వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

శిక్షణా తరగతులకు హాజరుకావడానికి ఆసక్తి గల వర్కింగ్ జర్నలిస్టులు తమ పేర్లను మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో 06.06.2025వ తేదీలోగా నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

కార్యదర్శి,తెలంగాణ మీడియా అకాడమీ,హైదరాబాద్.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి : కలెక్టర్ సంతోష్

సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : గ్రామస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి కీలకంగా మారుతోందని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. మంగళవారం గద్వాల్ మండలం అనంతపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొని భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ, రిజిస్ట్రార్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. వారి భూ సంబంధిత సమస్యలు అడిగి తెలుసుకుని, పరిష్కార మార్గాలపై సూచనలు ఇచ్చారు. అధికారులకు తగిన మార్గదర్శకాలు తెలియజేసి, సమస్యలు వేగంగా పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. భూ భారతి కార్యక్రమం ద్వారా గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి భూమి సంబంధిత సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో జూన్ 3 నుండి జూన్ 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. భూ సమస్యలు ఉంటే సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం అన్ని దరఖాస్తులు స్వీకరించేంత వరకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతుల భూ సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఫారాల స్వీకరణ నుండి ఆన్‌లైన్ నమోదు వరకు ప్రతి దశలో బాధ్యతతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో జరిగే భూ భారతి సదస్సులను సద్వినియోగం



చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ అలివేలు, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్,రెవిన్యూ సిబ్బంది, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి : బొడ్డు శంకర్

సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : తొలకరి ముందుగానే ప్రారంభమైనందున నాణ్యమైన విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం అందుబాటులో ఉంచడంతో పాటు మార్కెట్‌లో నకిలీ విత్తనాలను అరికట్టాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అర్వపల్లి మండల తాసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ మాట్లాడుతూ.. వానాకాలం ప్రారంభమై రైతులు సిద్ధమవుతున్న తరుణంలో ఎస్సారెస్పీ కాల్వల వెంట చెట్లు పెరిగిపోయి, తూములు కూలిపోయి, కాల్వలు అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయని, వెంటనే మరమ్మతులు చేసి ముందుగానే రైతాంగానికి సాగునీరు విడుదల చేయాలన్నారు.
సన్నాలకు బోనస్ ఇప్పటివరకు ఇవ్వలేదని, అలాగే లైసెన్స్ లేని వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సకాలంలో పంట రుణాలను బ్యాంకుల ద్వారా అందజేసి వ్యవసాయ రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటి వరకు రైతులు కొనుగోలు కేంద్రంలో అమ్మిన వడ్లకు డబ్బులు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రైతు కూలీ సంఘం నాయకుడు పగిడిమర్రి సోమయ్య, ధర్మాజీ, నరసయ్య, సంజీవ పాల్గొన్నారు.




## ఆదివాసీ, గిరిజనులపై వేధింపులు ఆపకుంటే ఉద్యమిస్తాం : ఎమ్మెల్యే కోవ లక్ష్మి



సత్యమేవ జయతే - కుమ్రం భీం ఆసిఫాబాద్ కుమ్రం భీం ఆసిఫాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో పోడు వ్యవసాయం చేస్తున్న రైతులపై అటవీ శాఖ అధికారులు అక్రమ కేసులు పెట్టి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తులుగా అధికారులు పనిచేస్తున్నారని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట అధికారుల వేధింపులకు నిరసనగా ఆదిమ, గిరిజన భూరక్షణ పోరాట కమిటీ, రాజ్ గోండ్ సేవా సమితి, గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి మద్దతు పలికారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ నిరసన తెలిపారు. ఆదివాసీల కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో గిరిజన హక్కులు సాధించిన అమరజీవి కుమ్రం భీం పోరాటాన్ని గుర్తు చేశారు. ఆదివాసీ గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ అధికారులు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసుల కోసం ఎప్పుడు అండగా ఉంటా అని, ఇప్పటికైనా అధికారులు స్వేచ్ఛగా గిరిజనుల హక్కులకు అడ్డు రాకుండా శాంతి యుతంగా ఉండాలన్నారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన పోరాట సమితి, సంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ మాజీ మంత్రి నా ఆస్తి కబ్జా చేశాడు.. ఎన్నారై నేత మురళీమోహన్ ఆవేదన




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఏపీ టీడీపీ మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, అతని అనుచరులు తన ఆస్తిని కబ్జా చేశారని ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ సభ్యుడు రావి మురళీ మోహన్ ఆరోపించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఏపీలోని చిలకలూరిపేటలో తనకు సాయికార్తీక్ సిటీ సెంటర్ పేరుతో షాపింగ్ కాంప్లెక్స్ ఉందని తెలిపారు. సదరు కాంప్లెక్స్‌లో రెండు థియేటర్లు, ఫంక్షన్ హాళ్లు, రెండు అంతస్తుల వాణిజ్య సముదాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. వాటి విలువ సుమారు రూ.69 కోట్లు ఉంటుందని చెప్పారు.
ఉద్యోగరీత్యా తాను 20 సంవత్సరాలుగా అమెరికాలోని ఫ్లోరిడాలో నివాసం ఉంటున్నానని మురళీమోహన్ తెలిపారు. గత పది నెలల క్రితం ఏపీకి చెందిన మాజీ మంత్రి టీడీపీ నేత పత్తిపాటి పుల్లారావు, అతని అనుచరులు తన షాపింగ్ కాంప్లెక్స్ మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాని తెలిపారు. తన తండ్రి కందిమల్ల అంజిబాబు అనే వ్యక్తి వద్ద రూ.97లక్షల రుణం తీసుకున్నాడని ఆరోపిస్తూ తన ఆస్తులను కబ్జాదారులు ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. నిజంగానే రుణం తీసుకుంటే తాను మొత్తం చెల్లిస్తానని చెప్పారు. రుణం పేరుతో తన ఆస్తిని కబ్జా చేస్తున్నారని, వారికి మాజీ మంత్రి పత్తిపుల్లారావు సహకారం ఉందన్నారు. ఈ విషయంపై అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు పెట్టడం లేదని, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. తన ఆస్తులను కబ్జా చేసిన వ్యక్తులందరూ టీడీపీ పార్టీయే కావడంతో సరైన చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. తనకు టీడీపీతో 37 సంవత్సరాల అనుబంధం లేదని, ఆ పార్టీ ఎన్ఆర్ఐ సెల్‌కు తాను సభ్యుడిగా ఉన్నానని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

## రైతులకు వివిధ రకాల విత్తనాలు ఉచితంగా పంపిణీ



సత్యమేవ జయతే - జడ్చెర్ల జడ్చెర్ల : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్య క్రమంలో భాగంగా వివిధ రకాల నాణ్యమైన విత్తనాలను జడ్చర్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు అందజేయడం జరిగింది. మంగళవారం చర్ల మండలంలోని మల్లెబోయినపల్లి రైతు వేదిక లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరి, జొన్న, కంది, విత్తనాలను రైతులకు అందించటం జరిగింది.ఈ సందర్భంగా 31 మంది రైతులకు వడ్ల బస్తాలు, ఒక్క రైతుకు 10 కేజీ బస్తా చొప్పున ఇవ్వటం జరిగింది. 31 మంది రైతులకు కందులు, ఒక్క రైతుకు 3 కేజీల బస్తా చొప్పున ఇవ్వటం జరిగింది. అదేవిధంగా 31 మంది రైతులకు జొన్నలు, ఒక్క రైతుకు 3 కేజీ బస్తా చొప్పున ఇవ్వటం జరిగింది.
ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వం సరఫరా చేసిన ఈ నాణ్యమైన విత్తనాలను పండించి రైతులు మార్కెట్‌లో అమ్మకుండా ఇతర రైతులకు సరఫరా చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్త సి హెచ్ బాలచందర్, జడ్చర్ల మండల వ్యవసాయ అధికారి గోపీనాథ్, వ్యవసాయ విస్తరణ అధికారులు నవనీత, శారద, సంతోష, ఎయంసి డైరెక్టర్ యాకుబ్, నిత్యానందం , బూర్ల వెంకటయ్య, మాచారం బాల్ రెడ్డి, సాయి రెడ్డి, అశోక్ యాదవ్, అంజి రెడ్డి , లక్ష్మన్ రావు, నర్సింహులు , వివిధ గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలు అందిస్తాం : వ్యవసాయ శాస్త్రవేత్త



సత్యమేవ జయతే - నాగర్‌కర్నూల్ నాగర్‌కర్నూల్ : ప్రతి గ్రామంలోని రైతుకు నాణ్యమైన విత్తనాలు అందజేయడం జరుగుతుందని వ్యవసాయ శాస్త్రవేత్త సుమలత అన్నారు. బుధవారం మండలంలోని పాలెం గ్రామంలో గల రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జూన్ 2వ తేదీన రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కాగా 3వ తేదీన మండల స్థాయిలో రైతు నేస్తం కార్యక్రమం జరిగే రైతు వేదికలో విత్తన పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా వరి,జొన్న వంటి రకాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. బిజినపల్లి మండలంలోని 9 క్లస్టర్లకు గాను 48 వరి, 24 జొన్న రకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నజీర్, నరేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాములు, ఏవో నీతి, ఏఈఓ విష్ణు, రైతులు ఉన్నారు.

## తాటిపాములలో పాఠశాలల నూతన భవన స్థల పరిశీలన



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాలలకు మంజూరైన నూతన భవనాలకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయనే మాట్లాడుతూ.. ఇటీవల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తాటిపాముల గ్రామంలో పర్యటించినప్పుడు ఆయా పాఠశాలలకు నూతన భవనాలను మంజూరు చేస్తామని చెప్పి నిధులు ప్రకటించడంతో స్థలాన్ని కాంట్రాక్టర్, ఇంజినీర్లతో కలిసి పరిశీలించినట్లు డీఈఓ తెలిపారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## ఇంజిన్‌లో షార్ట్ సర్క్యూట్.. కారులో చెలరేగిన మంటలు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ వద్ద సోమవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. గచ్చిబౌలి నుంచి మాదాపూర్ వైపు వెళ్తున్న ఓ కారులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన కారు డ్రైవర్, అందులోని ప్రయాణికులు.. క్షణాల్లో బయటకు దిగి తమ ప్రాణాలను కాపాడుకున్నారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. ఈ ప్రమాదం కారణంగా మాదాపూర్ %-% గచ్చిబౌలి రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే ఇంజిన్లో షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సత్యమేవ జయతే



# రేషన్ షాపుల అగచాట్లు..!









## మూడునెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో..

## = డీలర్ల తిప్పలు..వినియోగదారుల అవస్థలు...

సత్యమేవ జయతే, జూన్ 03, కుత్బుల్లాపూర్ ప్రతినిధి : ఈసారి వర్షాలు విస్తారంగా కురుస్తాయనే వాతావరణ శాఖ సూచన మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని చౌక ధరల దుకాణాల వినియోగదారులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో జూన్, జూలై,ఆగస్టు నెలలకు సంబంధించిన మూడు నెలల రేషన్ సరుకులను ఒకేసారి ఈ జూన్ నెలలోనే ఇవ్వాలని రేషన్ డీలర్లకు ఆదేశాలు జారిచేశారు. దాంతో బాలానగర్ సర్కిల్ – 1 పరిధిలోని రేషన్ షాప్ డీలర్లు మరియు వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్కిల్ వ్యాప్తంగా రేషన్ షాపులు చిన్న చిన్న షట్టర్ గదుల్లో నిర్వహించడం మూలాన ఒకేసారి మూడు నెలల రేషన్ సరుకులను నిల్వ చేసుకోవడం వారికి పెద్ద సవాలుగా మారింది. వినియోగదారులు ఒకేసారి గుంపులుగా అధిక సంఖ్యలో రేషన్ దుకాణాలకు పోటెత్తడం వలన మిషన్లు మొరాయించడం, సర్వర్లు సతాయించడంతో నిత్యవసర సరుకులు పంపిణి చేయాలంటే డీలర్లకు పెద్ద తలనొప్పిగా తయారైంది. రేషన్ సరుకుల కోసం వినియోగదారులు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటలవరకు రేషన్ షాపుల ముందు బారులు తీరుతూ సరుకులకోసం పడిగాపులుకాస్తున్నారు.గంటలతరబడి క్యూ లైన్లల్లో నిల్చోలేక ఆడవాళ్లు అనేక అవస్థలు పడుతున్నారు. రేషన్ షాపుల వద్ద ప్రభుత్వం ఎలాంటి మౌలిక వసతులు (త్రాగునీరు, నీడ మొ..!! ) కల్పించకపోవడంతో సరుకుల కోసం క్యూ లైన్లల్లో నిలుచున్న వినియోగదారులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఆకలి దప్పికలకు ఓరుస్తూ అనేక అగచాట్లు పడుతున్నారు. కాబట్టి సంబంధిత అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కారించాలంటూ రేషన్ డీలర్లు మరియు వినియోగదారులు కోరుతున్నాను.

# దళితునీ పెళ్లి జులుసును అడ్డుకున్న పెత్తందారులు అరెస్టుచేయాలి.... కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఆర్ నవీన్ కుమార్.

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్ మాట్లాడుతూ.... వికారాబాద్ జిల్లా తాండూరు మండల పరిధిలోని బెల్కడూరు గ్రామంలో మే నెల 18న దళిత యువకుడు పెళ్లి చేసుకొని తన స్వగ్రామం జలుస్తీస్తుండగా, దళితులు గ్రామంలో ర్యాలీలు తీయొద్దు మా పెత్తందారులకు అవమానం చేయొద్దు దళితులుగా ఉండాలి అంటూ అవమాన పరుస్తూ జలుసు ఆపేసిన బూతులు తిట్టి కొట్టిన గ్రామ పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని, జిల్లా ఎస్పీ గారికి డిమాండ్ చేస్తున్నాము అన్నారు. దళితుల కేసుల పట్ల వివక్ష చూపిస్తున్న డీస్పీ నీ సస్పెండ్ చేయాలి. జిల్లా అధికారులు కలెక్టర్, ఎస్పీ లు ఆ గ్రామాన్ని వెంటనే సందర్శించాలని అన్నారు లేనిచో జిల్లా దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సతీష్, లాయర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు బి శ్రీనివాస్, యాదయ్య ప్రజాసంఘాల నాయకులు సురేందర్ రాకేష్ లక్ష్మయ్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..



# ఐపీఎల్ సీజన్‌లో అంబానీ జియో హాట్‌స్టార్ ద్వారా ఎంత సంపాదించారు?

: ప్రజలు మ్యాచ్ చూడటానికి జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను కొనుగోలు చేస్తారు. దీని వల్ల జియో హాట్‌స్టార్ సంపాదిస్తుంది. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ల ద్వారా ఆదాయం పెరగడం వల్ల ముఖేష్ అంబానీకి సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ల నుండి మాత్రమే కాకుండా మ్యాచ్ లైవ్ స్ట్రీమింగ్ సమయంలో..

: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 చివరి మ్యాచ్ జూన్ 3న నరేంద్ర మోడీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్ %–% రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగింది. ఐపిఎల్ 2025 బిసిసిఐ జేబులను నింపడమే కాకుండా జియో హాట్‌స్టార్ వంటి ప్రసారకర్తలను కూడా డబ్బుతో నింపుతుంది. ఈ సంవత్సరం 64.3 కోట్ల మంది ప్రేక్షకులు ఫైనల్ మ్యాచ్‌ను ఆస్వాదించారు.



గత సంవత్సరం 60.2 కోట్ల మంది క్రికెట్ ప్రేమికులు జియో సినిమాలో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ చూశారు. అంటే ఈసారి గత సంవత్సరం రికార్డు కూడా బద్దలైంది. ఇప్పుడు జియో సినిమా, హాట్‌స్టార్ విలీనం తర్వాత ఈ సంవత్సరం కోట్లాది మంది జియో హాట్‌స్టార్‌లో పీబీకేఎస్, ఆర్‌సీబీ మధ్య జరిగిన మ్యాచ్‌ను ఆస్వాదించారు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు %–% పంజాబ్ కింగ్స్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ క్రేజ్ ముఖేష్ అంబానీ జేబులను నింపింది. హాట్‌స్టార్, జియో సినిమా విలీనం తర్వాత ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ జియో హాట్‌స్టార్‌లో 63.16 శాతం వాటాను కలిగి ఉంది. ఇందులో 46.82 శాతం వయాకామ్ 18 ద్వారా, 16.34 శాతం ప్రత్యక్ష వాటా. ఫైనల్ మ్యాచ్ సమయంలో విపరీతమైన వీక్షకుల సంఖ్య కారణంగా కంపెనీ షేర్లు పెరగవచ్చు. ప్రజలు మ్యాచ్ చూడటానికి జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను కొనుగోలు చేస్తారు. దీని వల్ల జియో హాట్‌స్టార్ సంపాదిస్తుంది. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ల ద్వారా ఆదాయం పెరగడం వల్ల ముఖేష్ అంబానీకి సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ల నుండి మాత్రమే కాకుండా మ్యాచ్ లైవ్ స్ట్రీమింగ్ సమయంలో చూపించే ప్రకటనల నుండి కూడా చాలా డబ్బు వస్తుంది. 2025 ఐపీఎల్ సీజన్‌లో రిలయన్స్ జియోస్టార్ (%జీఱశీూఖతీ%), డిస్నీ, రిలయన్స్ వయాకామ్18 సంయుక్త సంస్థ, టీవీ, డిజిటల్ ప్రసార హక్కులను కలిగి ఉంది. ఈ సీజన్‌లో జియోస్టార్ మొత్తం రూ. 6,000–7,000 కోట్ల మధ్య ప్రకటన ఆదాయాన్ని సాధించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది.సాధారణంగా ఐపీఎల్ మ్యాచ్ సమయంలో 10 సెకన్ల ప్రకటనను చూపించడానికి 18 నుండి 19 లక్షలు వసూలు చేస్తారు. కానీ ఈ సంవత్సరం ఐపీఎల్ ప్రారంభానికి ముందు ఈసారి ఫీజులు 20 నుండి 30 శాతం పెరగవచ్చని మీడియా నివేదికలలో ప్రస్తావణ వచ్చింది. ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రారంభానికి ముందు ఈ సంవత్సరం ముఖేష్ అంబానీ ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో ప్రకటనలను చూపించడం ద్వారా రూ. 6000 కోట్లకుపైగా సంపాదించవచ్చని చాలా చర్చ జరిగింది. మ్యాచ్ సమయంలో మీరు చూసే ప్రకటనలను చూపించడానికి బ్రాడ్‌కాస్టర్ (జియో హాట్‌స్టార్) కంపెనీల నుండి చాలా డబ్బు వసూలు చేస్తుంది. ఫైనల్ మ్యాచ్ తర్వాత, ఈ సంవత్సరం మ్యాచ్ సమయంలో ప్రజలకు ప్రకటనలను చూపించడం ద్వారా ముఖేష్ అంబానీ ఎంత డబ్బు సంపాదించారో సమాచారం బయటకు రావచ్చు, కానీ ప్రస్తుతం ఐపీఎల్‌లో ప్రకటనలను చూపించడం ద్వారా ముఖేష్ అంబానీ ఇప్పటివరకు ఎంత డబ్బు సంపాదించారో అధికారిక సమాచారం లేనప్పటికీ.. వేల కోట్లల్లో ఉంటుందని భావిస్తున్నారు.

ప్రకటన ఆదాయం: జియోస్టార్ ఐపీఎల్ 2025 కోసం రూ. 4,500 కోట్ల ప్రకటన ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గత సంవత్సరం రూ. 3,900 కోట్లతో పోలిస్తే 15% పెరుగుదల.

సబ్‌స్క్రిప్షన్ ఆదాయం: జియోసినిమా కొత్త %ూు% సబ్‌స్క్రిప్షన్ ప్యాక్ ద్వారా 100 రోజుల్లో 150 లక్షల చెల్లింపు సభ్యులను చేరుకుంది.

ప్రకటన ధరలు: 10 సెకన్ల ప్రకటనల ధరలు రూ. 18–19 లక్షలుగా ఉన్నాయి. ఇది గత సంవత్సరం రూ. 16.4 లక్షలతో పోలిస్తే 9–15% పెరుగుదల.

ప్రేక్షకుల సంఖ్య: జియోసినిమా ఐపీఎల్ 2024లో 62 కోట్ల భారతీయులను చేరుకుంది. ఇది 38% పెరుగుదల.

సంస్థల భాగస్వామ్యాలు: జియోస్టార్ 12 ప్రధాన స్పాన్సర్లతో ఒప్పందాలు కుదుర్చుకుంది. వాటిలో %ూదీ×%, కోకా–కోలా, ఫోన్‌పే, అమూల్, క్యాంపా, మై11సర్కిల్, జాక్వార్ వంటి సంస్థలు ఉన్నాయి. ఈ మొత్తం ఆదాయం, జట్టు స్పాన్సర్‌షిప్‌లు, ప్రత్యక్ష ప్రదర్శనలు, ఇతర వాణిజ్య ఒప్పందాలను కలిపి, ఐపీఎల్ 2025 మొత్తం వాణిజ్య ఆదాయం రూ. 6,000–7,000 కోట్ల మధ్య ఉండవచ్చని అంచనా.

# రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం కృషి : షాబాద్ తహసీల్దార్



సత్యమేవ జయతే – షాబాద్ షాబాద్ : రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని షాబాద్ తహసీల్దార్ ఎండీ అన్వర్ అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని పోలారం, బొబ్బిలిగామ గ్రామాల్లో సిబ్బందితో కలిసి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అనంతరం రైతుల భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ ఎండీ అన్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భూరతి చట్టం ద్వారా పెండింగ్‌లో ఉన్న రైతుల భూ సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల్లో తప్పులు, మిస్సింగ్‌లు, సర్వే నెంబర్‌లలో విస్తీర్ణంలో తప్పు, ఒప్పులకు సంబంధించి రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సాధ్యమైనంత వరకు అక్కడే పరిష్కరించనున్నట్లు తెలిపారు. మండలంలోని 25 రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు గ్రామాల వారీగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.

# వర్షాకాలం ప్రారంభమైనందున, రైతులకు, సకాలంలో కల్తీ లేని ఎరువులు, విత్తనాలు, అందించాలి. బి. ఆర్. టీ యు. వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ భూమొల్ల. కృష్ణయ్య...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, వ్యవసాయదారులకు, ముందస్తుగా, ఎరువులు, విత్తనాలు, అందించడంలో గోరంగా విఫలం చెందిందని, గత 12 ఏళ్ల, కిందటి పాలనను, గుర్తు చేస్తుందని విమర్శించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎక్కడ తనిఖీ చేసిన కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులే ప్రత్యక్షమవుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల ముందు, రైతులకు ఇచ్చిన హామీలను అన్నింటిని తుంగలో తోక్కరని విమర్శించారు. గత బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ గారి పాలనలో, రైతులు స్వర్ణ యుగాన్ని చూశారనీ వర్షాకాలానికి ముందుగానే రైతులకు, లాగోడి ,ఖర్చుల నిమిత్తం, ఎకరాకి రూ,10.000/– చొప్పున రైతుబంధులి అందించే వాళ్లని, కల్తి లేని, నాణ్యమైన, ఎరువులు, విత్తనాలు , ఎంత కావలిస్తే అంత అందజేసే వాళ్ళని గుర్తుచేశారు. రైతులకు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేసుకోవడానికి ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, అందజేసే వాళ్ళని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేవారని, వ్యవసాయ మార్కెట్లను, రైతులు పండించిన. పంటలను భద్రపరచుకోవడానికి, అత్యదు నిక శీతలగోడౌన్లను, గోడౌన్లను, నిర్మించి ఇచ్చారని, గుర్తు చేశారు. రైతులకు సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేసుకోవడానికి సలహాలు, సూచనలు, ఇవ్వడానికి, పురుగుమందు వాడడంలో సలహాలు, సూచనలు, ఇవ్వడానికి, రైతులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి, రైతు వేదికలు నిర్మించి ఇచ్చారని, గుర్తు చేశారు. వ్యవసాయానికి రైతులకు, 24 గంటలు ఉచిత, నాణ్యమైన, విద్యుత్తు ను సరఫరా చేశారని గుర్తు చేశారు. ఏదన్న కారణం చేత, రైతు చనిపోయిన, వారం రోజుల్లోనే, ఐదు లక్షల రైతు బీమా ఆ కుటుంబానికి అందజేసేవారని గుర్తు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలన రైతులకు ఇచ్చిన ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, పదిహేను వేల రైతు భరోసా , సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, అందించడంలో ఘోరంగా విఫలం చెందారని విమర్శించారు. వర్షాలు పడి వరి ధాన్యం తడిసిపోతున్న ,మొలకలు ఎత్తుతున్న, కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనడంలో గోరంగా విఫలం చెందారని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రాష్ట్రంలో రైతుల అవసరాల నిమిత్తం ఎంత ? ఎరువు, ఎన్ని విత్తనాలు, అవసరమో గుర్తించి, తక్షణమే ఆలస్యం లేకుండా, రైతు భరోసా ఇవ్వాలని, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ, రైతుల అండగా ఉండి, రైతుల పక్షాన నిలబడి, పెద్ద ఎత్తున ఆందోళన,పోరాటాలు, చేస్తుందని హెచ్చరించారు..

# మళ్లీ లక్షకు చేరువలో బంగారం ధర.. భారీగా పెరుగుతున్న పసిడి

అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ మార్కెట్ రేట్లు మన దేశంలో బంగారం ధరలపై ప్రభావం చూపుతాయి. ఇంకా అమెరికా డాలర్, రూపాయి మారక విలువ కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు కూడా బంగారం ధరలను నిర్ణయిస్తాయి..

%బంగారం ధరలు రోజురోజుకు ఎగబాకుతున్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు అంతకు రెండింతలు పెరుగుతోంది. తాజాగా నిన్న రూ.98,850 ఉన్న బంగారం ధర ప్రస్తుతం లక్షకు చేరువలో కొనసాగుతోంది. జూన్ 4 బుధవారం రూ.99,070 వద్ద ఉంది ఇక వెండి ధర విషయానికొస్తే లక్షా 200 రూపాయలు ఉంది. ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు లేదా స్థిరంగా కొనసాగవచ్చు. దేశంలోని ప్రధాన నగరాల్లో ధరల వివరాలు తెలుసుకుందాం.

చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,070 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర 90,810 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,070 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర 90,810 ఉంది.

# 8 ఏళ్ల నిరీక్షణకు తెర.. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ టైటిల్








8 ఏళ్ల నిరీక్షణకు తెర.. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ టైటిల్ %ఖూా% 2025 : ఐపీఎల్‌లో ఛాంపియన్‌గా నిలవాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(%=జదీ%) కల నెరవేరింది. మూడుసార్లు ఆఖరి మెట్టుమీద తడబడిన ఆర్సీబీ ఎట్టేలకు ట్రోఫీని ముద్దాడింది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్ 6 పరుగుల తేడాతో ఓడించి విజేతగా అవతరించింది. ఐపీఎల్‌లో ఛాంపియన్‌గా నిలవాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు() కల నెరవేరింది. మూడుసార్లు ఆఖరి మెట్టుమీద తడబడిన ఆర్సీబీ ఎట్టేకేలకు ట్రోఫీని ముద్దాడింది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్( 6 పరుగుల తేడాతో ఓడించి విజేతగా అవతరించింది. విరాట్ కోహ్లీ(43), జితేశ్ శర్మ(24) మెరుపులతో 190 రన్స్ కొట్టిన బెంగళూరు.. కృనాల్ పాండ్యా(2-17) రాణించడంతో పంజాబ్‌ను కట్టడి చేసింది. శశాంక్ సింగ్(61 నాటౌట్) చివరిదాకా పోరాడినా ఓటమిని తప్పించలేకపోయాడు. చివరి ఓవర్లో శశాంక్ 22 సిక్సర్లతో చెలరేగినా.. బెంగళూరు విజయం ఖాయమైంది. సాలా కప్ నమదే అంటూ ఐపీఎల్ బరిలో నిలిచే ఆర్సీబీ తమ కలను సాకారం చేసుకుంది. ఆరంభ సీజన్ నుంచి ట్రోఫీ కోసం చకోర పక్షిలా ఎదురుచూసిన ఆ జట్టు 18వ సీజన్‌లో ఛాంపియన్‌గా అవతరించింది. ఉత్కంఠ పోరులో పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. దాంతో, రెండోసారి ఫైనల్ చేరిన పంజాబ్‌కు గుండెకోత తప్పలేదు.బెంగళూరు నిర్దేశించిన భారీ ఛేదనలో పంజాబ్ ఓపెనర్లు దూకుడుగా ఆడారు. ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న ప్రియాన్ష్ ఆర్య(24) బౌండరీలతో విరుచుకుపడ్డాడు. అయితే.. ప్రభ్‌సిమ్రన్(26) సింగ్‌కు 9 పరుగుల వద్ద లైఫ్ లభించింది. హేజిల్‌వుడ్ ఓవర్లో అతడిచ్చిన సులువైన క్యాచ్‌ను షెపర్డ్ నేలపాలు చేశాడు. చేతుల్లో పడిన బంతిని ఒడసి పట్టుకోలేకపోయాడు. ఆ తర్వాత హేజిల్‌వుడ్ ఓవర్లో వరుసగా 2 ఫోర్లు బాదిన ప్రియాన్ష్.. చివరకు అతడి ఓవర్లోనే వెనుదిరిగాడు. పవర్ ప్లేలో 52 రన్స్ చేసిన పంజాబ్ పటిష్ట స్థితిలో ఉంది. కానీ, కృనాల్ పాండ్యా ఓవర్లో ప్రభ్‌సిమ్రన్ భువనేశ్వర్‌కు తేలికైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం వచ్చిన వచ్చిన శ్రేయాస్ అయ్యర్ (1) నిరాశపరిచాడు. క్వాలిఫయర్ 2లో అజేయ అర్థ శతకంతో జట్టును గెలిపించిన అతడు షెపర్డ్ బౌలింగ్‌లో బంతిని థర్డ్ మ్యాన్ దిశగా ఆడబోయి వికెట్ కీపర్ జితేశ్ చేతికి చిక్కాడు. ఆ షాక్ నుంచి తేరుకునే లోపే ఇంగ్లిస్‌ను కృనాల్ ఔట్ చేయగా 94 వద్ద నాలుగో వికెట్ పడింది.

**8 ఏళ్ల నిరీక్షణకు తెర.. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ టైటిల్**

ఐపీఎల్‌లో ఛాంపియన్‌గా నిలవాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కల నెరవేరింది. మూడుసార్లు ఆఖరి మెట్టుమీద తడబడిన ఆర్సీబీ ఎట్టేలకు ట్రోఫీని ముద్దాడింది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్)ను 6 పరుగుల తేడాతో ఓడించి విజేతగా అవతరించింది. %ఖూా% 2025 : ఐపీఎల్‌లో ఛాంపియన్‌గా నిలవాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(%=జదీ%) కల నెరవేరింది. మూడుసార్లు ఆఖరి మెట్టుమీద తడబడిన ఆర్సీబీ ఎట్టేకేలకు ట్రోఫీని ముద్దాడింది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి విజేతగా అవతరించింది. విరాట్ కోహ్లీ(43), జితేశ్ శర్మ(24) మెరుపులతో 190 రన్స్ కొట్టిన బెంగళూరు.. కృనాల్ పాండ్యా(2-17) రాణించడంతో పంజాబ్‌ను కట్టడి చేసింది. శశాంక్ సింగ్(61 నాటౌట్) చివరిదాకా పోరాడినా ఓటమిని తప్పించలేకపోయాడు. చివరి ఓవర్లో శశాంక్ 22 సిక్సర్లతో చెలరేగినా.. బెంగళూరు విజయం ఖాయమైంది.









# మీ థైరాయిడ్ పనితీరును మెరుగు పరచడానికి 3 యోగా ఆసనాలు

ఆరోగ్యకరమైన జీవనశైలి థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడానికి మీకు సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరిచేందుకు మరియు మీ జీవక్రియను పెంచడానికి ఈ యోగా ఆసనాలను మీ దినచర్యలో చేర్చడానికి ప్రయత్నించండి. దాదాపు ప్రతి మూడవ భారతీయుడు ఏదో ఒక రకమైన థైరాయిడ్ రుగ్మతతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు పెరగడానికి మరియు హార్మోన్ల అసమతుల్యతకు థైరాయిడ్ సమస్యలు ప్రధాన కారణాలలో ఒకటి. ఈ పరిస్థితి పురుషులతో పోలిస్తే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఇందులో మంచి పోషణ, క్రమమైన వ్యాయామం, థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడంలో మీకు సహాయపడుతుంది. వాస్తవానికి, మీ దినచర్యకు యోగా జోడించడం మీ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో మరియు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రధానంగా రెండు రకాల థైరాయిడ్ రుగ్మతలు ఉన్నాయి - హైపోథైరాయిడిజం (తగినంత థైరాయిడ్ హార్మోన్లు లేకపోవడం) మరియు హైపర్ థైరాయిడిజం (అధిక థైరాయిడ్ హార్మోన్లు కలిగి ఉండటం). ప్రధాన కారణాలలో ఒకటి మన దైనందిన జీవితంలో ఒత్తిడి. థైరాయిడ్ గ్రంథి మీ శరీరంలోని దాదాపు అన్ని జీవక్రియ ప్రక్రియలను ప్రభావితం చేసే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అత్యంత సాధారణ థైరాయిడ్ సమస్యలు థైరాయిడ్ హార్మోన్ల అసాధారణ ఉత్పత్తిని కలిగి ఉంటాయి. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. థైరాయిడ్ రుగ్మతల లక్షణాలు రాత్రి 8 నుండి 10 గంటలు నిద్రపోయాక లేదా రోజూ ఒక ఎన్ఎపి తీసుకోవలసిన అవసరం వచ్చిన తరువాత అలసట బరువు పెరగడం లేదా బరువు తగ్గలేకపోవడం మూడ్ స్వింగ్స్, ఆందోళన లేదా నిరాశ హార్మోన్ల అసమతుల్యత - పిఎంఎస్, క్రమరహిత కాలాలు, వంధ్యత్వం తక్కువ సెక్స్ డ్రైవ్ కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ లేదా స్నాయువు చల్లని చేతులు మరియు కాళ్ళు పొడి లేదా పగుళ్లు చర్మం, పెళుసైన గోర్లు మరియు అధిక జుట్టు రాలడం మలబద్ధకం పేలవమైన ఏకాగ్రత లేదా జ్ఞాపకశక్తి తక్కువ మెడ వాపు, గురక లేదా గొంతు వాయిస్ థైరాయిడ్ రుగ్మతలకు కారణాలు మీ రక్తంలో థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలను పరీక్షించడం ద్వారా హైపర్ థైరాయిడిజం మరియు హైపోథైరాయిడిజం నిర్ధారణ అవుతుంది. థైరాయిడ్ ద్వారా స్రవించే హార్మోన్లను కొలుస్తారు, అలాగే థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ (టిఎస్హెచ్), పిట్యూటరీ గ్రంథి విడుదల చేసే రసాయనం, థైరాయిడ్‌లో హార్మోన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. హైపర్ థైరాయిడిజం అన్ని రకాల హైపర్



థైరాయిడిజం థైరాయిడ్ హార్మోన్ల అధిక ఉత్పత్తి కారణంగా ఉంది, అయినప్పటికీ ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉన్నాయి: టాక్సిక్ అడెనోమాస్ సబ్-అక్యూట్ థైరాయిడిటిస్ అధిక అయోడిన్ వినియోగం హైపోథైరాయిడిజం హైపోథైరాయిడిజం యొక్క కారణాలు: హషిమోటో యొక్క థైరాయిడిటిస్ థైరాయిడ్ గ్రంథిని తొలగించడం అయోడైడ్ అధిక మొత్తంలో బహిర్గతం లిథియం ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, హైపోథైరాయిడిజం మైక్సెడెమా కోమాకు కారణమవుతుంది, ఇది అరుదైన కానీ ప్రాణాంతక స్థితి, దీనికి తక్షణ హార్మోన్ చికిత్స అవసరం. థైరాయిడ్ రుగ్మతలకు యోగా థెరపీ మీ థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని యోగాసనాలు క్రింద ఉన్నాయి. ప్రతి భంగిమ / ఆసనాన్ని 10 సెకన్ల పాటు ప్రాక్టీస్ చేయండి మరియు 5 సెట్లను పునరావృతం చేయండి. ఉష్ట్రసనా థైరాయిడ్ రుగ్మతలకు ఉష్ట్రసనా భంగిమ యొక్క నిర్మాణం: యోగా చాప మీద మోకాలి మరియు పండ్లు మీద చేతులు ఉంచండి. అదే సమయంలో, చేతులు నిటారుగా ఉండే వరకు మీ వెనుకభాగాన్ని వంపు మరియు అరచేతులను మీ కాళ్ళపైకి జారండి. మీ మెడను వక్రీకరించవద్దు లేదా వంచుకోవద్దు కానీ తటస్థ స్థితిలో ఉంచండి. ఈ భంగిమలో కొన్ని శ్వాసల కోసం ఉండండి. ఊపిరి పీల్చుకోండి మరియు నెమ్మదిగా ప్రారంభ భంగిమకు తిరిగి రండి. మీ చేతులను ఉపసంహరించుకోండి మరియు మీరు నిటారుగా ఉన్నప్పుడు వాటిని మీ తుంటికి తీసుకురండి. లాభాలు ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరం ముందు భాగంలో విస్తరించి తెరుస్తుంది. ఇది వెనుక మరియు భుజాలను కూడా బలపరుస్తుంది. ఇది తక్కువ వెన్నునొప్పి శరీరాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది వెన్నెముక యొక్క వశ్యతను మెరుగుపరుస్తుంది మరియు భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇది రుతు అసౌకర్యాన్ని అధిగమించడానికి సహాయపడుతుంది. హలాసనా థైరాయిడ్ వ్యాధికి హలాసనా భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోండి. మీ అరచేతులను మీ శరీరం పక్కన నేలపై ఉంచండి. మీ ఉదర కండరాలను ఉపయోగించి, మీ కాళ్ళను 90 డిగ్రీల పైకి ఎత్తండి. మీ అరచేతులను నేలమీద గట్టిగా నొక్కండి మరియు మీ కాళ్ళు మీ తల వెనుకకు పడటానికి అనుమతించండి. మీ కాలి వెనుక అంతస్తును తాకేలా చేయడానికి మీ మధ్య మరియు దిగువ వెనుకభాగాన్ని నేల నుండి ఎత్తడానికి అనుమతించండి. అరచేతులు నేలపై చదునుగా ఉంటాయి, కాని ఒకరు మోచేయి వద్ద చేతులు వంచి, అరచేతులతో వెనుకకు మద్దతు ఇస్తారు. ఆసనాన్ని కొద్దిసేపు చేయండి. లాభాలు ఇది మలబద్ధకం మరియు కడుపు రుగ్మతలను తొలగిస్తుంది. శరీర కొవ్వును తగ్గించడానికి హలసానా సహాయపడుతుంది. థైరాయిడ్, కిడ్నీ, ప్లీహము మరియు ప్యాంక్రియాస్ వంటి అవయవాలు ప్రేరేపించబడతాయి. ఇది అధిక రక్తపోటును సాధారణీకరిస్తుంది. రుతు రుగ్మతలతో బాధపడుతున్న మహిళలకు ఇది సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, అందువల్ల ఈ భంగిమను క్రమం తప్పకుండా అభ్యసిస్తున్న విద్యార్థి తన విద్యా పనితీరులో ఎంతో ప్రయోజనం పొందుతాడు. రివర్స్డ్ రక్త ప్రవాహం చర్మాన్ని పోషకంగా మరియు యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. కండరాల ఫైబర్స్ మరియు గర్భాశయ వెన్నుపూస, థొరాసిక్ వెన్నుపూస మరియు వెనుక భాగంలో కటి వెన్నుపూస బలోపేతం అవుతాయి. ఇది మీ వెనుకభాగాన్ని సరళంగా మరియు బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. సలహా : లుంబగో, మెడ నొప్పి, స్పాండిలైటిస్ మరియు అధిక రక్తపోటు ఉన్నవారు ఈ భంగిమను పాటించకూడదు. సర్వంగాసన థైరాయిడ్ సమస్యలను నయం చేయడానికి సర్వంగాసన భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోవడం ద్వారా ప్రారంభించండి. మీ చేతులు మీ శరీరం పక్కన ఉంచండి. మీ కాళ్ళను నేల నుండి శాంతముగా ఎత్తండి మరియు ఆకాశానికి ఎదురుగా ఉన్న అడుగులతో నేలకి లంబంగా ఉంచండి. నెమ్మదిగా మీ కటిని ఎత్తండి మరియు నేల నుండి వెనుకకు. మీ ముంజేతులను నేల నుండి తీసుకురండి మరియు మద్దతు కోసం మీ అరచేతులను మీ వెనుక భాగంలో ఉంచండి. మీ భుజం, మొండెం, కటి, కాళ్ళు మరియు కాళ్ళ మధ్య సరళ రేఖను సాధించడానికి ప్రయత్నించండి. మీ గడ్డం మీ ఛాతీతో తాకడానికి ప్రయత్నించండి మరియు మీ చూపులను మీ పాదాలపై కేంద్రీకరించండి. లాభాలు సర్వంగాసన సిర్సాసన యొక్క అనేక ప్రయోజనాలను అందిస్తుంది మరియు ప్రదర్శించడం సులభం. స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారికి ఈ ఆసనం మంచిది. ఇది కోర్ బలాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది సమతుల్య భావాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రివర్స్ రక్త ప్రవాహానికి సహాయపడుతుంది, తద్వారా ముఖానికి మెరుగైన రక్త సరఫరా మరియు చర్మాన్ని పోషించడం మరియు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. ఇది మెడ, భుజం మరియు వెనుకకు బలం మరియు వశ్యతను ఇస్తుంది. సలహా : మణికట్టు, మెడ లేదా భుజం సమస్య ఉన్న అభ్యాసకులు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. మహిళలు రుతుస్రావం లేదా గర్భధారణ సమయంలో ఈ ఆసనం చేయకుండా ఉండాలి. విస్తరించిన థైరాయిడ్, కాలేయం లేదా ప్లీహము, గర్భాశయ స్పాండిలైటిస్, స్లిప్డ్ డిస్క్ మరియు అధిక రక్తపోటు లేదా ఇతర గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రాక్టీషనర్లు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. వివిధ సాగతీత, మెలితిప్పిన మరియు కుదించే యోగా ఆసనాలు థైరాయిడ్ గ్రంధిని ఉత్తేజపరుస్తాయి మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను అభివృద్ధి చేసే థైరాక్సిన్ను విడుదల చేయమని శరీరానికి చెబుతాయి. యోగా ఆసనాలు మంచి ఆరోగ్యం కోసం తక్కువ వ్యాయామం. అయితే, మీరు ఏదైనా యోగా కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించాలి.



# ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే కలిగే లాభాలివే..!



చాయ్ ప్రియులు సాధారణంగా రోజుకు 5 కప్పుల కన్నా ఎక్కువగానే చాయ్ తాగుతుంటారు. అయితే చాయ్ తాగినప్పుడల్లా అందులో ఉండే చక్కెర శరీరంలోకి వెళ్లి అధికంగా క్యాలరీలు చేరేలా చేస్తుంది. దీంతో బరువు అధికంగా పెరుగుతారు. అయితే టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే అధిక బరువు ముప్పు నుంచి తప్పించుకోవడంతోపాటు పలు ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మలబద్ధకంతో బాధపడేవారికి బెల్లం ఎంతో మేలు చేస్తుంది. టీలో బెల్లంను చేర్చడం వల్ల జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. జీర్ణ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. బెల్లంలో ఉండే ఐరన్‌తో రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. దీంతోపాటు శరీరంలోని అవయవాలకు రక్త సరఫరా పెరుగుతుంది. టీలో బెల్లంతోపాటు కొద్దిగా అల్లంను కూడా చేర్చుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు, అలర్జీలు తగ్గుతాయి. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్ చేసే నష్టాన్ని తగ్గిస్తాయి.


